www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 27 ఫిబ్రవరి 2024

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



ఎన్నికల విధుల నుంచి సడలింపు ఇవ్వాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి నెల్లూరు : జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో విధులు నిర్వ హించటం చాలా ఒత్తిడితో కూడుకుని ఉంటుందని, కావున 58 ఏళ్ల వయస్సు పైబడిన ఉపాధ్యాయులకు దీర్ఘకాలికంగా అనారోగ్యంతో ఉన్న ఉపాధ్యాయులకు మహిళలకు విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని యుటిఎఫ్ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌ను కలిసి ఈ మేరకు యుటిఎఫ్ జిల్లా కమిటీ నాయకులు వినతి పత్రం అందజేశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వి.వి శేషులు,జిల్లా ప్రధాన కార్యదర్శి జివి చలపతి శర్మ, జిల్లా ఉపాధ్యక్షులు ఎం సి అచ్చయ్య,జిల్లా కోశాధికారి ఏ.మురళీధర్ రావు, జిల్లా కార్యదర్శిలు కె .నాగిరెడ్డి ఎస్.కె .ఖాజావలి, ఎన్. సురేంద్రబాబు, మండల నాయకులు తిరుపాలు ఎస్.కె .రియాజ్అహమద్, వి.సీనయ్య,ఎస్.సుబ్రహ్మణ్యం కార్యకర్తలుపాల్గొన్నారు.

నెల్లూరులో రాజకీయ దుమారం..!

రాజకీయాలు రసవత్తరంగా మారాయి. అధికార వైసిపితోపాటు, ప్రతిపక్ష టిడిపి, జనసేన, పార్టీల్లో అసంతృప్తి రుగులుతోంది. నిన్నటి వరకు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాజీనామా. టిడిపిలో చేరిక అంశం అసక్తి కలిగిస్తే, టిడిపి అభ్యర్థులను ప్రకటించిన తరువాత ఆపార్టీలోనూ నేతలు, కార్యకర్తలు గుర్రుగా ఉన్నారు. ఎప్పుడు ఏ రాజకీయ పరిస్థితులు వస్తా యోనని ఆందోళన కనిపిస్తోంది.వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పెద్ద ఎత్తున రాజకీయం చేస్తున్నారు. జిల్లా వ్యాపి తంగా పెద్ద ఎత్తున ఎంఎల్‌లు, మాజీ ఎంఎల్ఎలు, జెడ్‌పిటిసి, సర్పంచ్‌లు, ఎంపిటిసి, కార్పొరేటర్ల తోపాటు వైసిపి నేతలను పెద్దఎత్తున తన వెంట టిడిపిలోకి తీసుకొస్తున్నారు. మార్చి 2న నెల్లూరులో జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకోడానికి సిద్ధమవుతున్నారు..

- ◆2న చంద్రబాబు రాక..విపిఆర్ టిడిపిలో చేరిక
- ◆'కాటంరెడ్డి' పోటీకి సమాయత్తం
- ◆బాబుకు 'బొల్లినేని' అల్టిమేటం
- ◆'పనబాక' పరిస్థితి ఏమిటి..
- ◆జనసేన నేతల నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. ఎన్నికల సమీపించే కొద్ది పెద్ద రాజకీయ ఎత్తుగడలు మారుతున్నాయి. ఉదయగిరి టిడిపి అభ్యర్థిగా కాకర్ల సురేష్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. రెండు రోజులుగా బొల్లినేని వెంకటరామరావు రాజకీయ భవిష్యత్తుపై చర్చ సాగుతోంది. సోమవారం ఉదయగిరి ప్రాంతానికి చెందిన ఆపార్టీ నేతలు అభ్యర్థిని మార్పుచేయాలని చంద్రబాబునాయుడుకు లేఖ రాశారు. అభ్యర్థిని మార్పు చేయాలని, లేదంటే సురేష్‌కు పనిచేయమని, పార్టీ విజయం సాధించలేదని చెప్పినట్లు తెలిసింది. మరోవైపు వైసిపి నేతలు బొల్లినేని రామారావుతో టచ్‌లో ఉన్నట్లు తెలిసింది. పార్టీలోకి వస్తే సముచిత స్థానం కల్పిస్తామని చెప్పినట్లు సమాచారం. వైసిపి నేతలు ఆయనతో మాట్లాడుతున్నారని తెలిసింది. అల్లూరు ఎంఎల్ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి సోమవారం కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి తాను ఎన్నికల్లో పోటీచేస్తున్నాని చెప్పారు. వైసిపినా లేదా కాంగ్రెస్‌నా ఎవరు టికెట్ ఇస్తే ఆపార్టీ తరవున పోటీచేస్తారని ప్రచారం సాగుతోంది. సూళ్లూరుపేట ఎంఎల్ఎ టికెట్ కోసం చివరి వరకు ప్రయత్నం చేసిన పనబాక దంపతలకు చుక్కెదురైంది. చివరి క్షణంలో ప్రముఖ పారిశ్రా మికవేత్త గంగా ప్రసాద్, మాజీ ఎంపి నెలవల సుబ్రమణ్యం కుమార్తెకు టికెట్ దక్కించుకున్నారు. ఇప్పుడు పనబాక కుటుంబానికి ఎక్కడ అవకాశం ఇస్తారో తెలియడం లేదు. బాబు నిర్ణయం పై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. నెల్లూరు నగర టికెట్ కోసం ప్రయత్నం చేశామని, టిడిపికి అవకాశం ఇచ్చారని జనసేన నేత మనుక్రాంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఒక్కసీటైనా తమ పార్టీకి ఇవ్వాలని పవన్‌కళ్యాణ్‌పై ఒత్తిడి తేడానికి సిద్ధమయ్యారు. నగరంలో ఆపార్టీ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఒక ఎంఎల్ఎ, మాజీ ఎంఎల్ఎలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితోపాటు టిడిపిలో చేరడానికి సిద్ధమైనట్లు తెలిసింది.

2న విపిఆర్ టిడిపిలో చేరిక..!

సీనియర్ నేత ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మార్చి 2న టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సమక్షంలో ఆపార్టీలో చేరనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక విపిఆర్ కన్వెక్షన్ సెంటర్‌లో జరిగే సభలో ఆయన పార్టీ తీర్థం తీసుకుంటారు. తొలుత విఆర్‌సి, లేదా వేణుగోపాల స్వామి కాలేజీ ప్రాంగణంలో సభ ఏర్పాటు చేసి, భారీ జనసమీకణ చేసి చేరాలని నిర్ణయం తీసుకున్నారు. చంద్రబాబునాయుడుకు సమయం లేకపోవడంతో విపిఆర్ కన్వక్షన్ సెంటర్‌కు మార్పు కున్నట్లు తెలిసింది. హైలికాప్టర్‌లో కనుపర్తి పాడు వచ్చి అక్కడ నుంచి విపిఆర్‌లో జరిగేసభలో పాల్గొని వెంటనే విజయవాడ వెళతారని తెలిసింది. విపిఆర్ వెంట భారీగా వైసిపి నేతలు పార్టీ మారుతారని తెలిసింది. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రజా మద్దతు వస్తుంది. కొందరు వైసిపి కార్పొరేటర్లు వచ్చి ఆయనతో ఉంటామని ప్రకటించారు. పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆయన కుమారుడు దినేష్‌రెడ్డి భారీ ర్యాలీగా వచ్చి మద్దతు తెలిపారు. కోవూరు నుంచి వేమిరెడ్డి ప్రశాంతి పోటీలో ఉంటారనే ప్రచారం సాగుతోన్న వేళ వీరి వద్దు ఆయనను కలవడం ఆసక్తి రేపింది. సూళ్లూరుపేట ఎంఎల్ఎ అభ్యర్థి, లాయర్లు, యువత, పెద్దసంఖ్యలో విపిఆర్ నివాసానికి వచ్చి సంఘీభావం తెలిపారు.

నారాయణతో విపిఆర్ భేటీ..!

మాజీ మంత్రి, టిడిపి అభ్యర్థి పి.నారాయణను ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కలిశారు. సోమవారం నారాయణ మెడికల్ కాలేజీలోని నారాయణ నివాసానికి వెళ్లిన ఆయనకు అబ్దుల్ అజీజ్ స్వాగతం పలికారు. ఇద్దరు నేతలు అనేక అంశాలపై మాట్లాడుకున్నారు. చంద్రబాబు రాక, సభ ఏర్పాట్లు, పార్టీలోకి ఎవరెవరు వస్తారో అనే అంశాలపై చర్చించినట్లు తెలిసింది. వేమిరెడ్డి వెంట డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ ఉన్నారు.

మాజీ మంత్రి నారాయణను కలిసిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

కావలిలో పార్టీ తరుపున పోటీచేస్తానని ప్రకటిస్తున్న కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి

నెల్లూరు సిటీ టికెట్ జనసేనకు ఇవ్వాలని నిరసన తెలుపుతున్న కార్యకర్తలు

మాట్లాడుతున్న మంత్రి కాకాణి

వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి -పొదలకూరు : రాష్ట్రంలో ప్రజల కిచ్చిన హామీల మేరకు సంక్షేమ కార్యక్రమాలను పూర్తిస్థాయిలో అమలుచేసి, వివిధ అభివద్ధి పనులను చేపట్టి పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని మొగళ్లూ రులో మండల ప్రజాపరిషత్‌క చెందిన రూ. నిధులు రూ. 8 లక్షలతో నిర్మించిన జల శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం పులికల్లు గ్రామంలో రూ. 21.50 లక్షలతో సైడ్ కాలువలు ప్రారంభించారు. 96 మంది లబ్ధిదారులకు 124 ఎకరాల అసైన్‌మెంట్ పట్టాలు పంపిణీ చేశారు. 137 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గ్రామాలకు సంబంధించి సంక్షేమ, అభివద్ధి కార్యక్ర మాలను పెద్ద ఎత్తున పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని మంత్రి తెలిపారు. పొదలకూరు తహసిల్దార్ వీర వసంత కుమార్, ఎంపీడీవో మహమ్మద్ రఫీ, జెడ్‌పిటిసి నిర్మలమ్మ, మాజీ ఎంపిటిసి భారతమ్మ, వైస్ ఎంపిపి వేణుంబాకం చంద్రశేఖర్‌రెడ్డి, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, నారాయణరెడ్డి , పెంచల రెడ్డి ఉన్నారు.

కోడి పందెం రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-గుడ్లూరు : మండలంలోని అమ్మ వారి పాలెం లో జరుగుతున్న కోడిపందేల జూద శిబిరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. ముగ్గురు జూదరులను అదుపులోకి తీసుకొని వారి దగ్గర ఉన్న 3 పందెం పుంజులను రూ. 3000 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మణ్ రావు వెల్లడించారు.

1న కార్మిక సంఘాల నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి-నెల్లూరు : కష్ణపట్నం పోర్ట్ కంటైనర్ టెర్మినల్ షెడ్యూల్‌ను ఆదాని యాజమాన్యం వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో మార్చి 1వ తేదీన కార్మిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ స్వతంత్ర పార్కు నుంచి ఆర్‌టిసి వరకు నిరసన ప్రదర్శన నిర్వహిం చనున్నట్లు కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియు, ఐఎఫ్‌టియు, ఏఐఎఫ్‌టియు (న్యూ), కృష్ణపట్నం పోర్టు వర్కర్స్ యూనియన్, ఆటో కార్మిక సంఘాల నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ పోర్టుకు సంబంధించిన కంటైనర్ టర్మినల్ తరలిపోతే వేలాదిమంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోతారని, సుమారు ప్రత్య క్షంగా పదివేల మంది తమ జీవనోపాధిని కోల్పోతారన్నారు. కష్ణపట్నం పోర్టు కేవలం బొగ్గు ఐరన్ ఓర్ ఎరువులను హ్యాండ్లింగ్ కోసమే ఉపయోగించి జిల్లాను కాలుష్య కోరల్లోకి నెట్టేసే ప్రయత్నం కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం కుటిల ప్రయత్నాలు చేస్తుందన్నారు. కార్మిక సంఘా లు, పోర్టులో పనిచేస్తున్న కార్మికులు ఈ వ్యవహారం వల్ల తమకు కలిగే నష్టాన్ని కలెక్టర్‌కు వివరించి, పోర్టు కంటైనర్ టెర్మినల్‌ను తరలించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినా ఫలితం లేదన్నారు. కష్ణపట్నం పోర్టు టెర్మినల్ తరలింపును రాజకీయాలు కోసం కాకుండా ఈ జిల్లా అభివద్ధి కోసం, ఈ జిల్లా యువతకు ఉపాధి కోసం పరిరక్షించుకోవాల్సిన బాధ్యత జిల్లా ప్రజలపై ఉందన్నారు. ఈ నేపథ్యంలో మార్చి 1వ తేదిన కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నగరంలో భారీ స్థాయిలో నిరసన ప్రదర్శన, సభా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.వి.వి. ప్రసాద్, కె. అజయ్ కుమార్, ఐ ఎఫ్ టి యు నాయకులు రాంబాబు, ఏఐఎఫ్టియు (న్యూ) నాయకులు యానాదయ్య, కష్ణపట్నం పోర్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గోగుల శ్రీని వాసులు,నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.రాజా ఉన్నారు.

మాట్లాడుతున్న కార్మిక సంఘాల నాయకులు

రైల్వే అధికారులకు 'కంచర్ల' వినతి

ప్రజాశక్తి-కందుకూరు : "అమత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా 554 రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోది శంకుస్థాపన చేస్తున్న సందర్భంగా కుప్పం రైల్వే స్టేషన్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుప్పం నియోజకవర్గం సమన్వ య కమిటీ చైర్మన్ ,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కుప్పం అభివద్ధికి రైల్వే కీలకమని తెలిపారు. కుప్పం రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరముందని రైల్వే స్టేషన్ అభివద్ధికి తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కుప్పం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిఎస్ మునిరత్నం రైల్వే అధికారులు ఉన్నారు.

రైల్వే అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న కంచర్ల శ్రీకాంత్

రైల్వే బ్రిడ్జి ప్రారంభం

ఉలవపాడు : మండల పరిధిలోని సుబ్బరాయుడు సత్రం సంఘం వద్ద అమతభారత్ స్టేషన్ పథకంలో భాగంగా 554 రైల్వేస్టేషన్ల పునరాభివద్ధికి 1500 రోడ్డు ఓవర్ బ్రిడ్జిల అండర్ పాస్‌లు జాతికా అంకితం చేసే కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్‌గా ప్రారం భోత్సవం చేశారు. పలువురు వక్తలు పాల్గొని మాట్లాడారు. ముందుగా ఉలవపాడు, చాకిచర్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పలు సంస్కృతి కార్యక్రమాలతో అలరి చారు. ముందుగా పాఠశాలలో నిర్వహించిన పలు వకత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు రైల్వే శాఖ వారు మెమొంట్లలు, ప్రశంస పత్రాలను, బహుమతి ప్రధానం చేశారు.ఉలవపాడు సర్పంచ్ మానికల.నాగలక్ష్మి ,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా, ఎస్ ఎస్ఈ పి డబ్ల్యూ కావలి షేక్ హుస్సేనీ, ఎస్ఎస్ ఈ వర్క్ కావలి ఆర్ నాగరాజు, ఎస్ ఎస్ ఈ పిడబ్ల్యూ ఉలవపాడు అశోక్, ఎస్ ఎస్ ఈ పిడబ్ల్యు సింగరాయకొండ శివనాగేశ్వం రావు, ఎస్ ఎస్ ఈ పి డబ్ల్యూ సింగరాయకొండ టి ఆంజనేయులు, సింగరాయకొండ రైల్వే బుకింగ్ క్లర్క్ రాంబాబు ఉన్నారు.

టిడిపిని ఆదరించండి : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని 32 వార్డులో మూడోరోజు బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు కరపత్రాలు పంపిణీ చేశారు. నాగేశ్వరరావు, పార్టీ నాయకులు సాయినగర్ 7, 8 లైన్లలో గడప గడపకు తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. రాజధాని అమరావతి విషయంలో జగన్ చేసిన మోసాన్ని ప్రజలు గుర్తు చేసుకోవాలని నాగేశ్వరరావు కోరారు. సంపూర్ణ మద్యపాన నిషేధం, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్, మెగా డిఎస్‌సి లాంటి హామీలు అమలు చేయకుండా ప్రజలకు తీరని అన్యాయం చేశారన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షుడు ముప్పవరపు వేణు, వార్డు నాయకులు ఉన్నం వీరాస్వామి, డబ్బుగోట్టు మల్లికార్జున, దామా వెంకటేశ్వర్లు, మెట్ల అశోక్ బాబు, పువ్వాడి రమేష్, చుండూరి మాల్యాద్రి, చల్లా మహేంద్ర, కొమర రమణయ్య, ఓరుగంటి రామ్మూర్తి, వీర వెంకట్రావు, బత్తిన అదేమ్మ, చుంచు వేణు, తుమాటి రవి, రావి సరిత, నాయకులు గోచిపాతల మోషే, చిలకపాటి మధుబాబు, రెబ్బవరపు మాల్యాద్రి ఉన్నారు.

పట్టణంలోని 3వ వార్డు ఉప్పుచెరువు ప్రాంతంలో సోమవారం అధికార పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు. రాబోయే ప్రభుత్వంలో 'మీ అందరికీ తగిన గుర్తింపు, ప్రాధాన్యత ఉంటుందని నాగేశ్వరరావు తెలిపారు. ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కుటుంబ సభ్యుల్లాగా చూసుకుంటానని, రాబోయే ఎన్నికల్లోటిడిపి అధికారంలోకి రావడానికి కషి చేయాలని వారికి సూచించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు నాయకులు వేముల ప్రసాద్, వేముల ఫణీంద్ర, భవనాసి వెంకటేశ్వర్లు, గుర్రం మధు, షేక్ కరీముల్లా, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, రాష్ట్ర వాణిజ్య భాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు వడ్డెళ్ళ రవిచంద్ర,నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, నియోజ కవర్గ ఐటీడీపీ అధ్యక్షులు షేక్ మున్నా, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ సలాం ఉన్నారు.

కూటమి విజయం ఖాయం : టిడిపి

కందుకూరు : రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమి విజయం సాధిం చడం ఖాయమని నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మొదటి విడతగా విడుదల చేసిన 94 మంది అభ్యర్థుల జాబితాలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలకు అధికశాతం సీట్లు కేటాయించి సామాజిక న్యాయం పాటించారని తెలిపారు. టిడిపి ఆవిర్భావం నుంచి ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనారిటీలకు సముచిత స్థానం కల్పించిందని మోషే గుర్తుచేశారు.

కందుకూరు తెరపైకి డాక్టర్ మురళీకృష్ణ

వైసిపి నుంచి బరిలో నిలిచేందుకు ఆసక్తి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గం వైసిపి శాసనసభ అభ్యర్థత్వం కోసం ఆశావాహుల సంఖ్య పెరుగుతుంది. ఇప్పటికే నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తగా నియమితులైన కటారి అరవింద యాదవ్ 10 రోజులు దాటినా కందుకూరు రాకపోవడంతో సరికొత్త నేతలు పోటీలోకి వస్తున్నారు. ఇప్పుడు ఈ పదవి కోసం పొరుగునే ఉన్న కనిగిరి నియోజకవర్గానికి చెందిన డాక్టర్ పెరుగు మురళీకష్ణ యాదవ్ పేరు వినిపిస్తోంది. ఆయన వైద్యశాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ అందుకున్నారు. ఆయన భార్య కూడా డాక్టరే. ఇద్దరూ కలిసి కనిగిరిలో ఆస్పత్రి నిర్వహిస్తున్నారు. కనిగిరి నియోజకవర్గంలోని వెలిగండ్ల మండలం, వెదుళ్ల చెరువు ఆయన స్వగ్రామం. గ్రామ రాజకీయాల్లో ఆయన కుటుంబానికి 30 ఏళ్ల సాన్నిహిత్యం ఉంది. పార్టీ ఆవిర్భావం నుంచి వైసిపిలో పనిచేస్తున్న డాక్టర్ మురళీకష్ణ ఆ పార్టీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నారు. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డితో పరిచయం ఉంది. అరవింద యాదవ్ వెనక్కి తగ్గటంతో తన వంతు ప్రయత్నాలకు డాక్టర్ మురళీకష్ణ తెర తీశారు. కందుకూరు నియోజకవర్గంలోని కొందరు యాదవ సామాజిక వర్గ ము ఖ్యులతో ఆయన ఫోన్లో మంతనాలు జరుపుతున్నారు. ఇంతకుముందే ఉలవ పాడు మండలం చాకిచర్లకు చెందిన కాకు ఉమావల్లి పేరును కూడా వైసిపి అధిష్టానం పరిశీలిస్తున్న విషయం తెలిసిందే. ఇలా రోజుకోపేరు తెరపైకి వస్తుండటం గమనార్హం.

డాక్టర్ మురళీకృష్ణ

'జగనన్నకు చెబుదాం' అర్జీలకు పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు

జగనన్నకు చెబుదాం (స్పందన) అర్జీలపై ప్రత్యేక దష్టి సారించి, సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో డిఆర్‌ఓ లవన్న, జడ్‌పి సిఈవో కన్నమ నాయుడు, డిపిఓ సుస్మితతో కలిసి జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలను ఇన్‌చార్జి కలెక్టర్ స్వీకరిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకి చెబుదాం (స్పందన) కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్ర మంలో అందుకున్న విజ్ఞప్తులకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని, ఫిర్యాదులు పునరావతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. డిఆర్‌డిఏ పిడి సాంబశివారెడ్డి, డిఎంహెచ్వో పెంచలయ్య, డిసిహెచ్ఎస్ రమేష్ నాథ్, హౌసింగ్,మెప్మా ఐసిడిఎస్ పిడిలు నాగరాజు,రవీంద్ర, హేనా సుజన్, బీసీ, ఎస్సీ వెల్ఫేర్ అధికారులు వెంకటయ్య, రమేష్, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి ఉన్నారు.

ఎస్‌పి కార్యాలయంలో.. స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'స్పందన' కార్యక్రమానికి బాధితుల నుంచి 104 ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం నగరంలో నిర్వహించిన పోలీసు స్పందన కార్యక్రమంలో పోలీసు శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఆన్ లైన్ ట్రేడింగ్, ప్రవేట్ చిట్స్, బ్యాంక్ లోన్స్, సైబర్ మోసాలు వంటి నేరాలను సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి కేసులను చేధించి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. అడిషినల్ ఎస్‌పి సిహెచ్ సౌజన్య, అడిషనల్ యస్.పి. (క్రైమ్స్) ఏవిఆర్‌పిబి ప్రసాద్, రూరల్ డిఎస్‌పి, ఎస్‌బి సిఐ 1,2 లు , కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి -నెల్లూరు : ఆర్‌డబ్ల్యూఎస్, సిపిడబ్ల్యూఎస్ వాటర్ సప్ల యస్కీం పథకం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు తాగునీరు సరఫరా చేస్తున్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం బకాయి వేతనాలు, పిఎఫ్ చెల్లించాలని, వేతనాలు పెంపుదల చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 6వ తేదిన విజయవాడ ధర్నా కార్యక్రమానికి జిల్లా నుంచి అధిక సంఖ్యలో కార్మికులు హాజరై విజయ వంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.వి.వి. ప్రసాద్, కె.అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ఈ మేరకు వారు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. కార్మికుల సమస్యల పరి ష్కారం కోసం చేస్తున్న ఈ పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు.

హత్యకేసులో ఆరుగురు నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని రామచంద్రాపురం, రామాల యవీధి ప్రాంతంలో ఈ నెల 19న చోటు చేసుకున్న ఎం.పెంచలప్రసాద్ హత్య ఘటనకు సంబంధించిన పెరుమాళ్ల పెంచల ప్రసాద్, సుర్లా సాగర్, ఇనుకుర్తి వెంకటసాయి, పి.మనోహర్, వేలు లివింగ్ స్టన్, బి.నాగేంద్రబాబు అనే ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. మృతునిపై దాడి చేసేందుకు వినియోగించిన ఆయుధాలు సెల్‌ఫోన్లు సీజ్ చేసినట్లు నగర డిఎస్‌పి డి.శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. సోమవారం దర్గామిట్ట వద్దనున్న నగర డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేసు వివరాలను నగర డిఎస్‌పి డి.శ్రీనివాసులరెడ్డి వెల్లడించారు. మిస్టరీగా మారిన హత్య కేసు విచారణకు పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. నవాబుపేట సిఐ ఎం.బాబి తన సిబ్బంది సహకారంతో దర్యాప్తును వేగవంతం చేశారు. మృతుని భార్య పోలీసుల విచారణలో పొంతన లేని సమాధానాలు ఇస్తున్న నేపథ్యంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి హత్య కేసును వివిధ కోణాలల్లో విచారణ చేపట్టారు. మృతుడు ఎం.పెంచలప్రసాద్‌కు కేసులో ప్రధాన నింధితుడైన పెరుమాళ్ల పెంచల వర ప్రసాద్ మంచి స్నేహితుడు. నిత్యం మృతుని భార్యతో స్నేహితుడు వర ప్రసాద్ ఛాటింగ్ చేయడం, క్రమం తప్పకుండా మాట్లాడుకో వడం వంటి కారణాల వల్ల సాన్నిహిత్యం ఏర్పడింది. ఈ వ్యవహారాన్ని గుర్తించిన మృతుడు తన భార్యతో ఛాటింగ్ చేయడం, మాట్లాడటం అంశాలపై తీవ్ర అభ్యంతరం తెలుపుతూ దూరంగా ఉండాలని పలు మార్లు స్నేహితుడిని హెచ్చరించాడు. దీంతో మిత్రుడిపై వర ప్రసాద్ కక్ష పెంచుకున్నాడన్నారు. వర ప్రసాద్ అతని స్నేహి తులతో కలిసి తన మేనమామ అయిన పెంచలప్రసాద్‌ను అడ్డుతొలగించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారన్నారు. ఈనెల 18న హత్య చేశారు. ఈ హత్య ఘటనలో తొమ్మిది మందికి సంబంధం ఉందని, ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకోగా మరో ముగ్గురు (నిరిక్షణ్, పసుపులేటి పెంచలయ్య, మృతుడు భార్య ఎం.సుహిత)ని అదుపులోకి తీసుకోవాల్సి ఉంది. కేసు ఛేదించడంలో ప్రతిభను కనపరిచిన సిఐ ఎం.బాబి, ఎస్ఐలు ఎస్.ఎ.రహీమాన్, సిహెచ్ చంద్రావతి, ఎం.జోజి, హెడ్‌కానిస్టేబుల్ ఎల్. పవన్ కుమార్, కానిస్టేబుల్స్ ఆర్.వి.రత్నయ్య, ఎస్ .సురేంద్ర బాబు, బి.మోహన్‌బాబు, ఎం.వేణు, జి.మస్తానయ్య, పి.వెంకటేశ్వర్లు, బి.మస్తానయ్యలను అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి

హెచ్ఎంపై విచారణ

గుడ్లూరు : గుడ్లూరు ఉన్నత పాఠశాలలో అదనపు గదులు నిర్మించేందుకు వీలుగా సర్వ శిక్ష డిఈఎ ఆదేశాల మేరకు పాఠశాల వెనక భాగంలో ఉన్న కొన్ని చెట్లు తొలగించడంతో పాఠశాలలో పనిచేసే కొందరు ఉపా ధ్యాయులు ఉద్దేశపూర్వకంగా చెట్లు నరికించారని ప్రధానోపా ధ్యాయులు పివి రామ్మోహన్ పై కొందరు స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో డిప్యూటీ డిఇఓ శ్రీనివాస రావు సోమవారం విచారణ చేపట్టారు. కందుకూరు ఎంఇఒ సుబ్బారావు, వివి పాలెం ఎంఇఒ ఎమల్లికార్జున, గుడ్లూరు ఎంఇఒ గోవర్ధన విచా రణలో పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరుల సమక్షంలో అధికారులు వివరాలు వెల్లడించారు. కేంద్రానికి సంబంధించిన పీఎం శ్రీ పథకానికి గుడ్లూరు జిల్లా ఉన్నత పరిషత్తు పాఠశాల ఎంపిక కావడంతో అదనపు గదులు నిర్మించేందుకు వీలుగా సర్వ శిక్ష డిఇఒ స్థానిక సర్వేయర్ తో కొలతలు వేయించి పాఠశాల వెనక భాగంలో ఉన్న స్థలాన్ని ఎంపిక చేశారు. వారి ఆదేశాల మేరకు గదులు నిర్మించేందుకు అడ్డుగా ఉన్న కొన్ని చెట్లను తొలగించాలని పాఠశాల హెచ్ఎం ను మిగతా ఉపాధ్యాయుల సమక్షంలో తెలిపారు. అధికారుల ఆదేశాల మేరకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించారని తెలిపారు.

టికెట్ కోసం 'వంకి' ప్రయత్నాలు

ప్రజాశక్తి-కందుకూరు : అరవింద యాదవ్‌కు బదులు తనకు వైసిపి అభ్యర్థిత్వం తక్కించుకో వడానికి ఆధిశంకరా విద్యాసంస్థల అధినేత వంకి పెంచల యాదవ్ ప్రయత్నిస్తున్నారు. వంకి పెంచలయ్య కుమార్తె అరవింద యాదవ్ వెనకడుగు ఈ నేపథ్యంలో తానే ఎన్నికల బరిలో నిలవాలని భావిస్తున్న పెంచలయ్య అందుకు తగ్గట్లు ప్రయత్నిస్తున్నారు. తాడేపల్లిలో మంగళవారం జరగనున్న పార్టీ సమావేశానికి రావాలంటూ కందుకూరు నియోజకవర్గంలోని కొందరు వైసిపి నేతలకు వంకి పెంచలయ్య సోమవారం ఫోన్లు చేశారు. శాసనసభ్యులు,సమన్వయ కర్తలు, ప్రజాప్రతినిధులతో జగన్మోహన్ రెడ్డి తాడేపల్లిలో విస్తత సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. పార్టీ శ్రేణులకు నిర్దేశం చేయడానికి ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. ఈ సమా వేశానికి అరవింద యాదవ్ వెళ్లాల్సి ఉంది.అందుకు ఆమె అంగీకరించలేదని తెలిసింది. నెల్లూరులో పార్టీ ప్రధాన కార్యదర్శి విజయ్ సాయి రెడ్డి నిర్వహించిన జిల్లా సమావేశానికి కూడా అరవింద యాదవ్ వెళ్లలేదు. ఆమెకు బదులు పెం చలయ్య వెళ్లారు. ఈ నేపథ్యంలో తాడేపల్లి సమావేశానికి సహితం కుమార్తెకు బదులు తానే వెళ్లడానికి వంకి పెంచలయ్య సమాయత్తం అవుతున్నారు. ఆర్థికపరమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న వంకీ పెంచలయ్య వంటి వారికి నియోజకవర్గ అభ్యర్థిత్వం ఇవ్వకూడదని వైసిపి శ్రేణులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన పార్టీ అభ్యర్థిత్వం కోసం చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయో లేదో వేచి చూడాలి.



శ్మశాన వాటికను పరిరక్షించాలి

నెల్లూరు : రూరల్ పరిధిలోని 24వ డివిజన్ కనపర్తి పాడులో 100 ఏళ్ల నుంచి గిరిజనుల శ్మశాన భూమి దురాక్ర మణ కాకుండా పరిరక్షిం చాలని రూరల్ గిరిజన సంఘం డిమాండ్ చేసింది. సోమవారం స్పందన కార్య క్రమంలో రూరల్ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జి కలెక్టర్, ఎస్ పి లను కలిసిన నాయకులు వినతిపత్రం అందజేశారు. సర్వేనెంబర్: 25/1–2ఏలో 2.60 సెంట్లు కేటాయిం చారన్నారు. ఆ భూమిని అదే గ్రామానికి చెందిన పర్వతాల రమణయ్య వారి కుటుంబ ఆక్ర ఆక్రమిం చిందన్నారు. స్థానికులు ఆ దురాక్రమణ నుంచి ఆ భూమిని కాపా డాలని గ్రామ ప్రభుత్వ ఉద్యోగులకు విజ్ఞప్తి చేశామన్నారు. జిల్లా అధికారులు తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి వెంటనే కబ్జా దారులపై చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం ఎస్‌పి స్పందన కార్యక్ర మంలో తిరుమ లేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజే శారు. గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి ప్రభాకర్ , సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం సీనియర్ నాయకులు బి.వి.రమణారెడ్డి, ప్రకాష్ , సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కిన్నెర కుమార్ , కొండా ప్రసాద్, రూరల్ కమిటీ సభ్యులు పంట దయాకర్ రెడ్డి ఉన్నారు.



హామీల అమలులో సిఎం జగన్ ఆదర్శం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రజలకు చెప్పిన ప్రతీ మాటను నిలబెట్టుకోవడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలిచారని, రాజకీయాల్లో విశ్వసనీయతకు నిలువుటద్దంగా ముఖ్యమంత్రి నిలుస్తున్నారని, జగనన్న కోసం రానున్న ఎన్నికల్లో ప్రజలు మళ్లీ ఆయనకోసం నడిచేందుకు సిద్ధంగా ఉన్నారని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నబీనగరం, పమిడిపాడు, మురగళ్ల గ్రామాల్లో విజయాభియాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. స్థానికంగా ఉన్న ఆలయాల్లో ఎంఎల్‌ఎ మేకపాటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విజయాభియాత్రగా సాగిన ఎంఎల్‌ఎ మేకపాటి ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. గతంలో వందల హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన ప్రతిపక్ష పార్టీ జగనన్నను ఒంటరిగా ఎదుర్కొలేక పొత్తులతో మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని, వారు మాటలు, హామీలు ఎన్నికలు జరిగిన మరుసటి రోజే మరిచిపోతారని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన వైసిపి ప్రభుత్వానికి ప్రజలకు మళ్లీ ఓటు అడిగే హక్కు ఉందన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపారని అన్నారు. సచివాలయాల వారీగా నిధులు కేటాయిస్తూ ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేశారని,

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

ప్రజలకు డిబిటి, నాన్ డిబిటిల రూపంలో కోట్లది రూపాయలను అందజేసినట్లు తెలిపారు. మురగళ్ల, పమిడిపాడు, నబీనగరం గ్రామాలలో ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలను అందించారని, సంక్షేమాభివృద్ధి కోసం రూ.6.78 కోట్ల డిబిటి, నాన్ డిబిటిల రూపంలో అందజేశారన్నారు. వైఎస్‌ఆర్ జలకళ పథకం ద్వారా 36 బోర్లు మంజూరు చేశారని, ఇందుకోసం రూ.43.20 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రూ.16లక్షలను అభివృద్ధి పనుల కోసం అందజేసినట్లు, టిటిడి శ్రీవాణి ట్రస్టు ద్వారా ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు, రానున్న రోజుల్లో ఆయా గ్రామలకు చేయబోయే అభివృద్ధిని కూడా ప్రజలందరికి తెలిసేలా గ్రామ సెంటర్లో ప్లెక్సీ ఏర్పాటు చేస్తున్నామని, ఎన్నికల అనంతరం ఈ పనులన్నింటినీ పూర్తి చేస్తామని హామీ ఇస్తున్నామన్నారు. పమిడిపాడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నిర్మించిన సిసిరోడ్లు, సైడ్ డ్రైయిన్ల నిర్మాణాలు, జలజీవన్ మిషన్ ద్వారా ఏర్పాటు చేసిన ప్రతి ఇంటికి పైపులైన్ నిర్మాణం, విద్యుత్ పనులను ఎంఎల్‌ఎ మేకపాటి లాంఛనంగా ప్రారంభించారు. నబీనగరంలో గ్రామసచివాలయం నిర్మాణం పూర్తి కావడంతో ప్రారంభోత్సవం నిర్వహించారు. మురగళ్లలో రూ.20.80 లక్షలతో నిర్మించిన వైఎస్‌ఆర్ విలేజ్ క్లినిక్‌తో పాటు సుమారు రూ.40 లక్షలతో నిర్మించిన సిసిరోడ్లు, సైడు కాలువల నిర్మాణాలు, పలు అభివృద్ధి పనులు పూర్తి కావడంతో వాటిని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం డాక్టర్ విజయం దొరసానమ్మ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా నిర్మాణం చేపట్టిన కళ్యాణ మండపాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి కలిగే అధికంగా మంచి చేశామని, సంక్షేమ పథకాలను అందించామని, సంక్షేమ ప్రభుత్వ కొనసాగింపు కోసం ప్రజలంతా వైఎస్సార్‌సిపిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, రూరల్ మండల కన్వీనర్ జితేంద్ర నాగ్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, కౌన్సిలర్ చెరుకూరు కామాక్షయ్య నాయుడు, శ్రీనివాసులు నాయుడు, సర్పంచులు సతీష్, బొలిగెర్ల వెంకటేశ్వర్లు, పువ్వాడి హరిత, వైసిపి నాయకులు గడ్డం శ్రీనివాసులు, రహీం, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-మర్రిపాడు: స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ ఆదేశాల మేరకు ఇదపదులో సర్పంచ్ గుర్రం శ్రీనివాసులు యాదవ్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది సోమవారం ప్రత్యేక పారిశుధ్య పనులను చేపట్టారు. గ్రామంలోని ప్రధాన వీధులలో చెత్తను తొలగించి శుద్ది చేసి, నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్ను చల్లారు. దోమలు వ్యాప్తి చెందకుండా ప్రజలు తమఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. తడి, పొడి చెత్తను డస్ట్‌బిన్లను వాడి పర్యావరణం కలుషితం కాకుండా ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు. నీటి తొట్టెలు, బకెట్లు, టైర్లు, ప్లాస్టిక్ వస్తువుల్లో నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వ్యాప్తి చెందుతాయని నీరు నిల్వ లేకుండా తగు జాగ్రత్త తీసుకోవాలన్నారు. నీటి గుంటల్లో దోమలు వ్యాప్తి చెందకుండా ఆయిల్ బాల్స్ వేశారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో వైద్య, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

28న జిల్లా కబడ్డీ జట్టు ఎంపిక

ప్రజాశక్తి-కావలి : జిల్లా పురుషుల సీనియర్ కబడ్డీ జట్టు ఎంపిక కావలి మిని స్టేడియంలో 28న నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ నగళ్ల శ్రీనివాస కిరణ్, ప్రెసిడెంట్ గద్దె వెంకటేశ్వర్లు, కార్యదర్శి వాయిల శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి రామిరెడ్డి కృష్ణమూర్తి సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఎంపిక కోసం వచ్చే క్రీడాకారులు 85 కేజీల బరువు ఉండాలన్నారు. క్రీడాకారులు 28వ తేదీ సాయంత్రం 3 గంటలకు రిపోర్ట్ చేయాలన్నారు. ఎంపికైన క్రీడా జట్టు విశాఖలో నిర్వహించే 70వ సీనియర్ కబడ్డీ టోర్నమెంట్లో పాల్గొంటుందని వారు తెలిపారు. వివరాలకు ఫోన్ 9440503548, 9298950860 నెంబర్లను సంప్రదించాలన్నారు.

పిల్లలకు నోట్‌బుక్స్ వితరణ

ప్రజాశక్తి-కావలి : కెనడాలో నివాసం ఉంటున్న ప్రవాస భారతీయులు ఎమ్.ప్రియాంక - ఓంకార్ చెట్టి దంపతులు వారి కుమార్తె చిన్నారి ఆధవ్ చెట్టి మొదటి పుట్టినరోజు సందర్భంగా సోమవారం తుపాన్ నగర్లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు సంస్థవ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా నోట్‌బుక్స్, స్వీట్స్ వితరణ చేయించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మాట్లాడుతూ వృత్తి రీత్యా విదేశాల్లో ఉంటున్న ఎమ్.ప్రియాంక - ఓంకార్ చెట్టి వారి కుమార్తె పుట్టినరోజు నాడు ఆడంబరాలకు పోయి వృథా ఖర్చులు చేయకుండా తాము పుట్టిన గడ్డపై ఉన్న అభిమానంతో, సేవ చేయాలనే ఉద్దేశంతో సంయుక్త సేవాసంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు అవసరమైన నోట్ బుక్స్, స్వీట్స్ వితరణ చేయించడం సంతోషంగా ఉందని తెలిపారు.

డిబిఎస్‌లో ఆటలపోటీలు

ప్రజాశక్తి-కావలి : మద్దూరుపాడులోని డి.బి.ఎస్. ఇంజనీరింగ్ కాలేజ్ కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు, పపులాలాధికారి రమేష్, ప్రిన్సిపాల్ టివిరావుల సహకారంతో నెహ్రూయువకేంద్రం (కేంద్ర ప్రభుత్వ సంస్థ ఢిల్లీ) కోఆర్డినేటర్ ఎ.మహేంద్రరెడ్డి నెల్లూరు వారి సౌజన్యంతో ప్రియదర్శిని మహిళా మండలి, అధ్యక్షులు, షేక్ ఖాదర్ బీ, ఆధ్వర్యంలో డి.బి.ఎస్. ఇంజనీరింగ్ విద్యార్థిని, విద్యార్థులకు, ఖోఖో, వాలీబాల్ ఆటల పోటీలు, నిర్వహించారు. పై పోటీలలో పాల్గొన్న వారికి, సర్టిఫికెట్స్, కళాశాల మెమెంటో, కోఆర్డినేటర్ ఎ.మహేంద్ర రెడ్డి ద్వారా అందజేశారు. డి.బి.ఎస్. ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం ఆటల పోటీలు నిర్వహించ కోరడానికి, నెల్లూరు నెహ్రూయువ కేంద్రానికి అవకాశం కల్పించినందుకు, కళాశాల యాజమాన్యానికి ధన్యవాదాలు, అభినందనలు తెలుపుకున్నామన్నారు. విద్యార్థులు ప్రతిరోజు చదువులతోపాటు ఆటలకు, కొంతసమయం, కేటాయించినచో, మేధాశక్తి పెరుగుతుందని, జిల్లా పరిధిలో, నెహ్రూ యువ కేంద్రం, విద్యార్థులు, ఉపయోగపడే మంచి కార్యక్రమాలు, చేస్తున్నామని, విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని, మహేందర్ రెడ్డి, ఖాదర్‌బీ సంయుక్తంగా ఇన్నారు. స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా, రత్నమ్మ ఫౌండేషన్, ఎంవి ప్రసాద్ రావు, రహీమ్ చారిటబుల్ ట్రస్ట్ ఎమ్‌డి అబ్దుల్ అలీం, జాగోసంస్థ ఎస్.డి.జమీర్, బైంటు హెల్ప్ ఎస్.రమేష్, కళాశాల సిబ్బంది, దినేష్, కళ్యాణ్, శేషసేన్, యూత్ వలంటీర్లు, లోకేష్, గోవింద, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరికలు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం 16వ వార్డు అట్లు ఫ్యాక్టరీ వద్ద ఉన్న ప్రజలు మొదటి సారి తెలుగుదేశం పార్టీలో చేరారు. వస్తున్నందున ఆ పార్టీలో చేరిన వారు కావ్య క్రిష్ణారెడ్డి పై ఉన్న నమ్మకంతో పార్టీలో చేరారు. టిడిపి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కావలి పట్టణం బుడంగుంట 17వ వార్డుకు చెందిన పలువురు వైసిపి నాయకులు ఆదివారం రాత్రి టిడిపిలో చేరారు. టిడిపి నాయకులు పోతిరెడ్డి శ్రీను ఆధ్వర్యంలో వైసిపి నాయకులు గద్దె సురేష్, పోతిరెడ్డి జేమ్స్, గోపాల మధు, మాలకొండయ్య, తదితర వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. కావ్య క్రిష్ణారెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ప్రతిపక్షానికి అండగా ఉంటా..

ప్రజాశక్తి-వరికుంటపాడు : నియోజకవర్గంలో ఉన్న ప్రతిపక్షానికి సమస్య పరిష్కరిస్తా పార్టీలో ఇచ్చితంగా అందరికి ఆదుకుంటానని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి హామీనిచ్చారు. మండల కేంద్రమైన జంగంరెడ్డి పల్లిలో శస్త్ర చికిత్స నిర్వహించుకొని ఇబ్బందుల పడుతున్న కొండేపోగు అంకోనియాలు గూర్చి స్థానిక మండల నాయకులు సమన్వయకర్తకు తెలియజేశారు. ఆయన సోమవారం బాధితుడి గృహానికి చేరుకొని పరామర్శించారు. తాను ఎప్పటికీ ప్రజలకు అనుకూలంగా వారి సమస్యలను పరిష్కరిస్తా నన్నారు. బాధితుడికి కుటుంబ సభ్యులు సమస్యలకు వదిలేందుకు స్థానిక నాయకులు అండజేశారు. కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాకర్ల విజయానికి పూజలు

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదిత సేవలు అందించి ప్రజలు మనస్సులు పొందిన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు పార్టీ నియోజకవర్గ అభ్యర్థి టిడిపి నాయకులు, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్‌ను నియమించడంపై ఆయన ఘన విజయం సాధించాలని గ్రామాల నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం మండల పరిధిలోని పలువు నాయకులు, కార్యకర్తలు గండిపాలెం శివాలయంలో సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని కోరుకున్నారు. గండిపాలెం ఎర్రరెడ్డిపల్లి, ఇస్కపల్లి గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

పల్స్‌పోలియో నిర్వహణపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సోమవారం పల్స్‌పోలియో నిర్వహణపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిమలూరు ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారిణి అనూష మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పల్స్ పోలియోకు సంబంధించిన 61 బూత్‌లు మార్చి 3, 4, 5 తేదీలలో ఆత్మకూరు రూరల్ (మహిమలూరు), ఆత్మకూరు అర్బన్‌లో ఏర్పాటు చేస్తామని, అందులో 2 ట్రాన్సిట్ బూత్‌లు (ఆత్మకూరు డిపో, ఎంజిఆర్ బస్టాండ్), 2 మొబైల్ బూత్‌లు ఉంటాయన్నారు. 0 మైగ్రెంట్ బూత్‌లు పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాలలో ఏర్పాటు చేస్తామన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా 0-5 సంవత్సరాల పిల్లలు అందరికీ పోలియో చుక్కలు వేస్తామన్నారు. కార్యక్రమానికి సంబంధించి ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో, పిల్లలకి ఎలా వేయాలన్న జాగ్రత్తల గురించి మహిమలూరు పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ అనూష వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ అనూష, డాక్టర్ అన్సా, ఎంఇఒలు నజీర్, చలపతి, ఎసిడిపిఒ సునీత, ఎంపిహెచ్‌ఇఒ సుధాకర్, ఎంపిహెచ్‌ఎస్ (ఎం) సయ్యద్, ఎంపిహెచ్‌ఎస్ (ఎఫ్) బి.పార్వతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం ఎస్.ఏ.పాలెం పంచాయతీ వెంకటేశ్వరపాలెం గ్రామంలోని శ్రీకోదండరామస్వామి ఆలయంలో సీతా సమేత కోదండరామ స్వామి, లక్ష్మణస్వామి, ఆంజనేయ స్వామి జీవధ్వజం, విమాన శిఖరం పరివార దేవతల నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో టిడిపి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. వెంకటేశ్వరపాలెం గ్రామస్థుల ఆహ్వానం మేరకు సోమవారం ఆలయానికి విచ్చేసిన క్రిష్ణారెడ్డికి ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

'కాకర్ల'కు టిడిపి నేతలు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి : జిల్లా టిడిపి ముఖ్య నేతలను ఉదయగిరి నియోజకవర్గ టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కాకర్ల సురేష్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయన సతీమణి టిటిడి ఢిల్లీ సలహా మండలి చైర్మన్ ప్రశాంతి రెడ్డిని ఆయన స్వగృహంలో కలిశారు. అలాగే ఉదయగిరి మాజీ ఎంఎల్‌ఎ కంభం విజయరామిరెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ నగర మేయర్ షేక్ అబ్దుల్ అజీజ్‌ను టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ వారి వారి స్వగృహంలో కాకర్ల సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి తన గెలుపునకు సహకరించాలని కోరారు. రాష్ట్రప్రజల సంక్షేమం కోరే మాజీ ముఖ్యమంత్రి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి చేసేం దుకు జిల్లాలో నియోజకవర్గంలో ప్రతి నాయకులతో కలిసి గెలుపునకు కృషి చేస్తానని ఉదయగిరి కొండపై టిడిపి జెండాను ఎగిరేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం కాకర్ల సురేష్ వారికి పుష్పగుచ్చాలు అందజేశారు. కాకర్లనును శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

దళిత సంఘర్షణ సమితి ధర్నా

ప్రజాశక్తి-కావలి

విశ్వకర్మ యోజన పథకం కేవలం బిజెపి కార్యకర్తలకేనా.. రుణాలు పొందడానికి బడుగు వర్గాలు పనికిరారా.. అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ప్రశ్నించారు. సోమవారం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఆర్‌డిఒ శీనానాయక్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ నరేంద్ర నాయకత్వంలో ఉన్న భారత ప్రభుత్వం రూ.10వేలకోట్లతో చేతి వృత్తుల వారికి చిన్న వ్యాపారస్తులకు లక్ష నుంచి 10లక్షల వరకు రుణ సౌకర్యం కల్పిస్తామని చెప్పి దళితులు గిరిజనులకు రుణ సౌకర్యం లేకుండా బిజెపి కార్యకర్తల వరకే దరఖాస్తు చేసుకొన్నారని ఆరోపించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో జరిగే ఈ పథకం డబ్బున్న కోటీశ్వరులకే వస్తుందన్నారు. ప్రభుత్వ సొమ్ము పార్టీ కార్యకర్తలకు ఇవ్వడం అన్యాయమన్నారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు జరుగుమల్లి విజయరత్నం, గిరిజన నాయకులు చౌటూరి లక్ష్మయ్య, కత్తి వెంకట రత్నం, ముస్లిముల నాయకులు ఎస్‌కె.హుస్సేన్, ఖాదర్‌భాషా, సుబ్రమణ్యం, విడవలూరు వెంకయ్య, తదితరులున్నారు.

ఆందోళన చేస్తున్న నాయకులు

రెండ్రోజుల్లో కార్యాచరణ ప్రకటిస్తా.. : కాటంరెడ్డి

ప్రజాశక్తి-అల్లూరు : రెండ్రోజుల్లో తన రాజకీయ కార్యాచరణ ప్రకటిస్తానని మాజీ ఎంఎల్‌ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ పార్టీ తరపున పోటీ చేస్తానా.. లేక స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానా అనేది ప్రకటిస్తానని తెలియజేశారు. పార్టీలతో సంబంధం లేకుండా మేమంతా మీ వెంట ఉంటామని కార్యకర్తలు అభిమానులు తెలియజేశారు.

గ్రంథాలయంలో దొంతు శారద సందర్శన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



ఆత్మకూరు పట్టణంలోని దొర్నాదుల సుబ్బమ్మ రామిరెడ్డి స్మారక గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద సోమవారం సందర్శించారు. భవన దాతల కుమారుడు దొర్నాదుల రవీంద్ర కుమార్‌రెడ్డి, కుమార్తె దొర్నాదుల గీతాంజలి ఆర్థిక సహకారంతో అవసరమైన భవన మరమ్మతులు, తెలుగు భారతి సేవాసమితి సమావేశ మందిరాన్ని ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్ దొంతు శారద మాట్లాడుతూ గ్రంథాలయానికి భవనాన్ని ఇవ్వడమేగాక అదనపు నిర్మాణాలు చేసి ఇవ్వడము వారి తల్లిదండ్రులపై వారికున్న ప్రేమ, గౌరవాన్ని తెలియజేస్తుందని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సెక్రటరీ కుమార్ రాజా, సాంబశివ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కంచి పరమేశ్వర రెడ్డి, కె వి శేషారెడ్డి, తెలుగు భారతి సేవాసమితి అధ్యక్షులు సోమవరపు సుబ్బరాయుడు, ప్రధాకార్యదర్శి వేంకటరెడ్డి, నారాయణరావు, గోవింద రెడ్డి, కొల్లా.వేంకటేశ్వర్లు, ఎస్‌వి చలమయ్య, ఎస్‌వి.రమణయ్య, కుడుముల సుధాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, రామిరెడ్డి, రవీంద్ర కుమార్, ఖాజారెడ్డి, సుధాకర్, మేధా సుబ్బయ్య, ప్రగతి రామ్మోహన్ రెడ్డి, గ్రంథాలయ అధికారులు రాజు, నారాయణరావు, చెన్న కృష్ణయ్య, పట్టణ ప్రముఖులు పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సేవాసమితి వారికి అభినందనలు తెలియజేశారు.

రైతులకు 9గంటల కరెంట్ ఇవ్వాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చేయాలని రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య కోరారు. సోమవారం స్థానిక విద్యుత్ శాఖ ఎడిఇ కోటేశ్వరరావుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయానికి 7గంటలు ఇచ్చే సరఫరాలో కూడా పలుమార్లు అంతరాయం ఏర్పడుతోందని వాపోయారు. ఎంతో ఆశతో వేసుకొన్న పంటలు ఎండు దశకు చేరుకున్నాయన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి 9 గంటల నిరంతరంగా కరెంట్ సరఫరా చేయాలని కోరారు.

వినతిపత్రం అందజేస్తున్న రైతుసంఘం నాయకులు

సాయి ప్రసాద్ నియామకం

ప్రజాశక్తి-కావలి

ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్‌సి, అండ్ ఎస్.టి.విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా కావలికి చెందిన సామాజిక కార్యకర్త, న్యాయవాది ఇస్కల సాయిప్రసాద్‌ను కలెక్టర్ ఎం.హరినారాయణన్ నియమించారు. ఈ కమిటీలో కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా మంత్రులు, ఎం.పి.లు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, ఎస్‌పిలతో పాటు, అఫీషియల్ సభ్యులు, అట్రాసిటీ కమిటీ సభ్యులు ఉంటారు. కాగా సాయిప్రసాద్ ఈ కమిటీలో సభ్యులుగా రెండవసారి కూడా నియమించబడ్డారు. ఈ సందర్భంగా న్యాయవాదులు సాయిప్రసాద్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల్లో విచారణ త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తానని తెలియజేశారు.

పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని వినతి

ప్రజాశక్తి-కావలి రూరల్

పట్టణంలో జనాభా పెరుగుతున్నందున కొన్ని గ్రామాలను మున్సిపాలిటీలో కలిసినందున ఆ మేరకు పారిశుధ్య కార్మికులను పెంచాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ఆర్‌డిఒ శీనా నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ పట్టణంలో జనాభా పెరుగుతున్నందున అంతేకాకుండా ముసునూరు, బుడంగుంట, మద్దూరుపాడు, గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేసినందున ఆమేరకు సరిపడా పారిశుధ్య కార్మికులు లేరని గతంలో ఉన్న కార్మికులే ఇప్పుడు ఉన్నారని అంతేకాకుండా ఉన్నవారిలో కొంతమంది చనిపోవడం, రిటైర్డ్ అయిపోవడం, జరుగుతున్నందున కార్మికుల ఖాళీలు ఏర్పడుతున్నాయని తెలిపారు. దానివల్ల తోటి కార్మికులపై పనిభారం పడి ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికులు ఇబ్బందులు పడకుండా పట్టణ అవసరాల మేరకు పారిశుధ్య కార్మికులను పెంచాలన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం ఏర్పడిన కార్మికుల ఖాళీలలో కరోనా కష్టకాలంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తక్కువ జీతాలతో పనులు చేసి ప్రజారోగ్యాన్ని కాపాడుతున్న డైలీ కార్మికులను నియమించాలని కోరారు. అంతేకాకుండా పట్టణంలో ఇంకా తగినంత మంది పారిశుధ్య కార్మికులను నియమించి పట్టణంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలన్నారు. కార్మికులను పెంచేంతవరకు సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాన్ని కొనసాగిస్తామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తురక సీనయ్య, ఎం.పోలయ్య, క్రాంతికుమార్, ఒంగోలు రమేష్, కె.బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

మున్సిపల్ నిధులు సొంతానికి వాడారు..

- కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ ఎదుట ఆందోళన, ర్యాలీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మున్సిపాలిటీ నిధులను సొంతానికి వాడుకున్నారని, ఆ అవినీతి బయట పెట్టేందుకు సమాచార చట్టం కింద వివరాలు అడిగితే మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు మున్సిపాలిటీలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నెల్లూరుపాలెంలో నిర్మించిన దివంగత మంత్రి గౌతమ్‌రెడ్డి విగ్రహానికి మున్సిపల్ నిధులు ఖర్చు చేశారని ఆరోపించారు. ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ నిర్మాణం రూ.4 కోట్లు పెట్టి కట్టామని ఎంఎల్‌ఎ చెప్పుకుంటున్నారని తెలిపారు. మున్సిపాలిటీ డబ్బులు ఎంత ఖర్చు పెట్టారని అడిగితే తనకు సమాధానం చెప్పడం లేదన్నారు. ఎంఎల్‌ఎ చేపట్టిన పలుసొంత నిధులలో మున్సిపాలిటీ నిధులు ఖర్చు చేశారని ఆరోపించారు. ఆత్మకూరు పట్టణంలో రోడ్లు ఆక్రమించి కట్టుకుంటున్నా ఎంఎల్‌ఎ పట్టించుకోవడం లేదన్నారు. మున్సిపల్ అధికారులు సమాచార చట్టానికి వివరణ ఇవ్వకపోతే మళ్లీ ఉద్యమిస్తామన్నారు.

ఆందోళన చేపడుతున్న కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి

మద్యనిషేధం హామీపై మాట తప్పిన జగన్

ప్రజాశక్తి-కావలి

మద్య నిషేధం చేసి ఓట్లు అడుగుతానన్న హామీపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట తప్పి మడమ తిప్పాడని కావలి అసెంబ్లీ టిడిపి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయం వద్ద ఆయన కార్యకర్తలను ఉద్దేశించించి మాట్లాడుతూ మద్య నిషేధం అని చెప్పినప్పుడు ప్రజలు ఎంతో సంతోషించారని, కానీ నేడు మద్యం రేట్లను మూడు రేట్లు పెంచేశారన్నారు. 57నెలల పాలనలో సుమారు 2 లక్షల కోట్ల నాసిరకం మద్యం అమ్మి, వాటి ద్వారా సమకూరిన లక్షలకోట్ల ఆదాయాన్ని తాడేపల్లి ప్యాలెస్‌కు తీసుకెళ్లాడని విమర్శించారు. నాసిరకం మద్యం కారణంగా దాదాపు 35లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని అనారోగ్యంతో ఆసుపత్రుల పాలయ్యారని అన్నారు. సుమారు 30 వేల మంది ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. కావలి వంటి చిన్న పట్టణం కూడా గంజాయికి కేంద్రంగా మారిందన్నారు. నాసిరకం మద్యం సేవించి విచక్షణ కోల్పోయి నేరాలకు, అత్యాచారాలకు పాల్పడుతున్నారన్నారు. మద్య నిషేధం అని చెప్పి అధికారంలోకి వచ్చి నేడు రాబోయే 15యేళ్ల పాటు వచ్చే మద్యం ఆదాయం కూడా తాకట్టు పెట్టి రూ.40 వేల కోట్లు అప్పు తెచ్చి తాడేపల్లి ప్యాలెస్‌లో దాచుకున్నారన్నారు. మద్యం షాపుల్లో డిజిటల్ పేమెంట్ కాకుండా నగదు చెల్లింపులు వెనుక పెద్ద స్కామ్ ఉందన్నారు. చిన్నచిన్న అంగళ్లలో కూడా డిజిటల్ పేమెంట్స్ చేస్తుంటే మద్యం షాపుల్లో మాత్రం నగదును తీసుకుంటున్నారంటే అక్కడ ఏదో అవినీతి జరుగుతుందనేది ప్రజలకు అర్థం అవుతుందన్నారు. మద్యం అక్రమ వ్యాపారం మొత్తం వైసిపి పెద్దల సిండికేట్ ద్వారానే జరుగుతుందన్నారు. మద్యం మహమ్మారికి జగన్ రెడ్డి, పెద్దిరెడ్డి, విజయసాయి రెడ్డి బాధ్యులని అన్నారు. ఈ నాసిరకం మద్యం పోవాలంటే జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని, ప్రజల సంక్షేమ తెలిసిన, అభివృద్ధి చేయగల నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రావాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తికొండ కిషోర్ బాబు, పోతుగంటి శ్రీకాంత్, బొంతా శ్రీనివాస యాదవ్, పొట్లూరు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కావ్య క్రిష్ణారెడ్డి

ముస్లిముల సంక్షేమానికి టిడిపి పెద్దపీట

ప్రజాశక్తి-కోవూరు

రాష్ట్రంలో గత తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో ముస్లిముల సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరిగిందని కోవూరు టీడీపీ ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. కోవూరులోని మసీదు వీధి ప్రాంతంలో సోమవారం నిర్వహించిన ప్రతిఅడుగు ప్రజల కోసం కార్యక్రమంలో భాగంగా ఆ ప్రాంత ముస్లిం యువత పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు బాలరవి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, మైనార్టీ నేత సాధిక్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరందరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఈ నాలుగేళ్ల పాలనలో ముస్లిముల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, డాక్టర్ బాలరవి, తదితరులు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు శివప్రసాద్‌రెడ్డి, సూరిశెట్టి శ్రీనివాసులు, నాటకరాణి వెంకట్, ఉయ్యూరు వేణు, రవికుమార్, జహంగీర్, కొండయ్య, కృష్ణచైతన్య, మనూద్ పాల్గొన్నారు.

అండర్ బ్రిడ్జి ఏర్పాటుతో సౌలభ్యం

ప్రజాశక్తి-కొడవలూరు

మండలంలోని టపాతోపు వద్ద అండర్ బ్రిడ్జి ఏర్పాటుతో మూడు మండలాలకు సౌలభ్యమైందని వక్తలు అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా ఆధునీకీకరించిన 554 రైల్వే స్టేషన్‌లు, 1500 పై ఓర్ అండర్ బ్రిడ్జి లకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సోమవారం ఢిల్లీ నుంచి వర్చువల్ గా ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి టపాతోపు అండర్ బ్రిడ్జి వద్ద నేతలు రైల్వే అధికారులు సోమవారం వీక్షించారు. కార్యక్రమంలో రైల్వే ఏడిఇఎన్ కేబీ రాజేంద్రప్రసాద్, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ బి.వంశీకృష్ణ, చీఫ్ కమర్షియల్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, ధనసాగర్, జాన్, టిటిఐ హరిబాబు, నల్లు కామేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి-మర్రిపాడు

ఇటీవల మండల కేంద్రంలో చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డ నలుగురు దొంగలను ఎస్‌ఐ విశ్వనాథ్ రెడ్డి సోమవారం ఉదయం చుంచులూరు క్రాస్ రోడ్డు వద్ద అరెస్ట్ చేశారని ఆత్మకూరు సిఐ వేణు తెలిపారు. సోమవారం పోలీస్ స్టేషన్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నలుగురు నిందితులు కారులో వచ్చి టీ దుకాణం వద్ద ఆపి టీ తాగిన అనంతరం మహిళ మెడలో ఉన్న బంగారు చైన్‌ను లాక్కొని వెళ్లారు. నిందితుల నుండి నాలుగు సవర్ల బంగారం, ఒక హోండా సిటీ కారు, రెండు ఇనుప రాడ్లు, రెండు రెంచీలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వీరు రాజమండ్రి పరిసర ప్రాంతాలకు చెందినవారుగా గుర్తించారు. వీరిపై ఆయాజిల్లాల్లో పలు కేసున్నట్లు సిఐ తెలిపారు. చైన్ స్నాచింగ్ కేసును తక్కువ రోజుల్లో చేధించిన ఎస్‌ఐ విశ్వనాథ్ రెడ్డి, సిబ్బందిని ఎస్‌పి అభినందించారు.

ప్రజాసేవకే మేకపాటి కుటుంబం అంకితం

ప్రజాశక్తి-జలదంకి

ప్రజాసేవకే మేకపాటి కుటుంబం అంకితం అని ఉదయగిరి వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం జలదంకి మండలంలోని కొత్తపాలెంలో విజయసంకల్పయాత్ర స్థానిక సర్పంచ్ చెరెడ్డి శుభరత్తమ్మ, చేరెడ్డి మస్తాన్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. 45సంవత్సరాలుగా ఉదయగిరి నియోజకవర్గంలో మేకపాటి కుటుంబానికి సానిహిత్యం ఉందన్నారు. నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, ఎంతో అభివృద్ధి చేశామని నియోజకవర్గ ప్రజలు తమ కుటుంబంపై చూపిస్తున్న ప్రేమను ఎన్నటికీ మర్చిపోమన్నారు. మేకపాటి గౌతమ్‌రెడ్డి పేరుతో 200ఎకరాల భూమిని, ఇంజనీరింగ్ కాలేజీని ప్రభుత్వానికి, వ్యవసాయ కళాశాల ఏర్పాటు కోసం ఇచ్చామన్నారు. మేకపాటి రాజమోహన్ రెడ్డి ఎంపిగా ఉదయగిరిలో డిగ్రీ కాలేజీ కృష్ణాపురంలో నవోదయ పాఠశాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రజాసేవకే తాను రాజకీయాల్లోకి వచ్చానని, వచ్చే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరల రాష్ట్రానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే కులమతాలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. వైసిపికి అండగా నిలిచి ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాను ఎంఎల్‌ఎ అయితే కొత్తపాలెంలో ఉన్న ఇనాం భూములను రైతులకు ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి, జెడ్‌పిటిసి మేదరమెట్ల శివ లీలమ్మ, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కా మదన్మోహన్ రెడ్డి, కొత్తపాలెం మాజీ ఎంపిటిసి బిజ్జం ఎరుకలరెడ్డి, సోమరుపాడు మాజీ సర్పంచ్ చేవూరి శ్రీనివాసుల రెడ్డి, జిల్లా వ్యవసాయ జనరల్ సెక్రటరీ రవి ప్రసాద్ నాయుడు, సర్పంచులు తమ్మినేని సతీష్ బాబు, బోడిమల్ల కృష్ణారెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ గుణపాటి సురేష్ రెడ్డి, గోపాల్ రెడ్డి, బాబుల్ రెడ్డి, ఆవల చిన్న రాఘవరెడ్డి, గుణపాటి రమేష్ రెడ్డి, గుణపాటి వెంకటేశ్వర రెడ్డి, సురే శేషారెడ్డి, దేవరపల్లి మధుసూదన్ రెడ్డి, గుమ్మలంపాటి సుబ్బారావు, సుబ్బారెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు అభివాదం చేస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

పోలీస్ స్టేషన్‌కు చేరిన ప్రశ్నాపత్రాలు

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మార్చి ఒకటో తేదీ నుంచి 18వ తేదీ వరకు జరుగు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ప్రశ్నపత్రాలు సోమవారం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాయి. ఈ ప్రశ్నా పత్రాలను పరీక్షల చీఫ్, డిపార్ట్‌మెంట్ అధికారులు సరి చూసుకొని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచారు. చేరిన ప్రశ్నాపత్రాలు వివిధ పరీక్షా కేంద్రంలో 355మంది పరీక్షలు రాయనున్నట్లు చీఫ్ డిపార్ట్‌మెంట్ అధికారులు తెలిపారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కళాజాతా

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని మన్మథరావుపేట, వెలగాలమ్మగుంట, తదితర ప్రాంతాల్లో సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ వంటి విషయాలను ప్రజలకు తెలుపుతూ అవగాహన కల్పించారు. ఊటుకూరు రామతీర్థం అంగన్‌వాడీ కేంద్రాలలో అనేక కార్యక్రమాలు పాటల రూపంలో చేసి చూపించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పి.సుమిత్ర, బి.రమణి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఆదిలక్ష్మి, సుబ్బమ్మ, తిరుపతమ్మ, పోలమ్మ, విజయ, లలిత, కామాక్షమ్మ, ఐసిడిఎస్ స్టాఫ్ కె.సుమ, బి.శైలజ, తదితరులు పాల్గొన్నారు.

సిటీ యూనియన్ బ్యాంకు
CUB
వేదాయపాళెం, నెల్లూరు ఫోన్ నెం : 7305049126

బంగారు నగల వేలము ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారులు తమ బంగారు ఆభరణములు హామీ పై తీసుకొనిన అప్పును తిరిగి చెల్లించమని రిజిస్టర్డు డిమాండ్ నోటీసు, రిజిస్టర్లు కాషన్ అండ్ డిఫాల్డ్ నోటీసు మరియు (రిజిష్టరు వేలం నోటీసుల ద్వారా తెలియపరచిన దర్మిలా సదరు అప్పును తీర్చనందున సదరు ఆభరణములు వస్తువులు అవి **"ఉన్నవి ఉన్నట్లుగా"** ప్రాతి పదికన, బ్యాంక్ నిబంధనల ప్రకారం **తేది: 05-03-2024 మధ్యాహ్నం 1 గంటకు** మా బ్రాంచి ఆవరణములో బహిరంగ వేలము వేయబడును. ఈ నోటీసు ఖాతాదారుడు మరణించిన యెడల వారి వారసులకు ఈ క్రింది ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను.
ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుటకుగాని,వేలం వాయిదా వేయుటకు గాని, రద్దు చేయుటకుగాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. హెచ్చు పాటదారుడు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. లేని యెడల ధరావత్తు కోల్పోవుదురు. వేలము ద్వారా లభించిన డబ్బులను మీ యొక్క ఖాతాలో జమపరచడం జరుగుతుంది. ఇందలి ఖాతాదారునికి మా బ్యాంకులో మిగతా అప్పులు ఏవైనా ఉన్నచో పై బాకీ పోగా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును.

వ.నెం	లోన్ ఖాతా నెం.	లోన్ తేది	ఖాతాదారుని పేరు & చిరునామా	బరువు గ్రా॥లో
1.	502112153000890	7-1-2022	గోనెల కిషోర్, ఈదూరు, టి.పి.గూడూరు, - 524311.	24.800
2.	502112153007692	10-2-2023	ఆనం రమ్య, డోర్ నెం.21-1-1011, లక్కీబోర్డ్ సెంటర్, బాలాజీనగర్, నెల్లూరు.	313.000

స్థలం : నెల్లూరు
తేది : 27-02-2024
సం/- బ్రాంచి మేనేజర్
సిటీ యూనియన్ బ్యాంకు లిమిటెడ్, వేదాయపాళెం, నెల్లూరు

టిడిపి ఇంటింటి ప్రచారం..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నెల్లూరు రూరల్ నియోజకవర్గం, 32వ డివిజన్, ఇందిరా నగర్, సంజయ్ గాంధీ నగర్ లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సతీమణి కోటంరెడ్డి సుజితమ్మ, కుమార్తెలు హైందవి, వైష్ణవిలు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, చంద్రబాబు నాయుడు, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికీ వెళ్లి అభ్యర్థించారు. ప్రజలనుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అందుబాటులో ఉండి నిరంతరం వారి శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారన్నారు. ప్రతి కార్యకర్తకు గుర్తుపెట్టుకుని రాబోవు కాలంలో మంచి ప్రాధాన్యత అందిస్తామన్నారు.

అసోసియేట్ ప్రెసిడెంట్‌గా పూర్ణచంద్రరావు ఏకగ్రీవం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

విజయవాడలో రాష్ట్ర రవాణా శాఖ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నెల్లూరు జిల్లా రాష్ట్ర రవాణా శాఖ సాంకేతిక అధికారుల సంఘ అసోసియేట్ ప్రెసిడెంట్ గా సహాయ మోటార్ వాహనాల తనిఖీ అధికారి పూర్ణచంద్రరావు, సలహాదారుగా కందుకూరు మోటార్ వాహనాల తనిఖీ అధికారి షేక్ మహమ్మద్ రఫీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జోనల్ స్థాయిలో రాష్ట్ర మూడవ జోన్ సెక్రటరీగా నెల్లూరు మోటార్ వాహనాల తనిఖీ అధికారి కార్తిక్ పవన్ కుమార్ జిల్లా ప్రతినిధిగా సహాయ మోటార్ వాహనాల తనిఖీ అధికారి జి. రఘువర్ధన్ రెడ్డిలను ఎన్నుకున్నారు. సాంకేతిక విభాగంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నెల్లూరు ఆర్‌టిఒ ఇన్‌ఛార్జ్ కొర్రపాటి మురళీమోహన్, కావలి ఆర్‌టిఒ సుధాకర్ రెడ్డి, స్థానిక మోటార్ వాహనాల తనిఖీ అధికారి బాలమురళీకృష్ణ పాల్గొన్నారు.

'పల్స్ పోలియో'పై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-కోవూరు

మండలంలో మార్చి 3వ తేదీ నిర్వహించబోయే పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమిష్టి కృషితో విజయవంతం చేసేలా వైద్య ఆరోగ్య సిబ్బంది. ఆశా. అంగన్వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని డాక్టర్ నిరంజన్ అన్నారు. మండలంలోని ఇనమడుగు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం పల్స్ పోలియో కార్యక్రమంపై సిబ్బందికి అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 సంవత్స రాలలోపు పిల్లలకు తప్పని సరిగా ఈ పోలియో చుక్కలు వేయాలన్నారు. నూరుశాతం ఈ పోలియో చుక్కలు వేసి విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్లు, తదితరులున్నారు.

అర్చులను సన్మానించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

అర్చులను విధిగా సన్మానించాలని పి. హెచ్.పి జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్ అన్నారు. సోమవారం స్థానిక జ్యోతినగర్ లోని వసుజ్యోతి చారిటబుల్ ట్రస్ట్ సమావేశ మందిరంలో పి.హెచ్.పి అసోసియేషన్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమా నికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా నారాయణ డెంటల్ కాలేజీలో హెచ్‌ఓడిగా పనిచేస్తున్న డాక్టర్ నటరాజన్ కన్నన్ ఎన్నో ఉన్నత చదువులు చదివి పి.హెచ్.డి పొంది, విద్యార్థులకు బోధించడమే కాకుండా ప్రజలకు కావలసిన సహాయ, సహకారాలు అందిస్తున్నందుకు గుర్తింపుగా ఢిల్లీలోని ఎస్.ఎల్ బాలి మెమోరియల్ అవార్డును అందుకున్నారన్నారు.

సమస్యలు లేకుండా పని చేస్తా

మాట్లాడుతున్న మాజీమంత్రి నారాయణ

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: 2024లో తెలుగు దేశం..జనసేన పార్టీల గెలుపే ధ్యేయంగా ప్రతీ నాయకుడు, కార్యకర్త పని చేయాలని... మాజీమంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా... నెల్లూరు నగరం 7వ డివిజన్‌లోని రత్నం స్కూల్, సాయిబాబా గుడి వద్ద విజయభేరి అపార్ట్ మెంట్ తదితర ప్రాంతాల్లో సోమవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి డివిజన్‌లోని ప్రతీ ఇంటికెళ్లి...2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని తెలియజేశారు. గడిచిన ఐదేళ్లగా వైసీపీ చేసిన అభివృద్ధి శూన్యమని వివరించారు. 2024లో టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని నారాయణ ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే... చివరి దశలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్ సిస్టమ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంతోపాటు... నిరుపేదలందరికి సొంత ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా నిరుపేదల పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని... వాటన్నింటిని కూడా ఖచ్చితంగా నెరవేరు స్తానని తెలిపారు. ఎన్నికలకు సమ యం దగ్గర పడిందని...ప్రతీ నాయకుడు, ప్రతీ కార్యకర్త ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లి... తెలుగుదేశం - జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేసే అభివృద్ధి, సంక్షేమాన్ని తెలియజేయాలని సూచించారు.

వరి పంటపై రైతులకు శిక్షణ

రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని నరుకూరు గ్రామంలో సోమవారం వరి పంటపై రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఆత్మ సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమంలో, జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సి.మారుతీదేవి, అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రైతులకు శిక్షణిచ్చారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు జిల్లా వనరుల కేంద్రం (నెల్లూరు) సి.మారుతీ దేవి రైతులకు వరిలో సమగ్ర పురుగుల యాజమాన్యం, నానో యూరియా, నానో డిఏపిపై రైతులకు శిక్షణ ఇచ్చారు. రకాలు, విత్తన శుద్ధి, మొలక శాతం నిర్ధారించుట, నారుమడి యాజమాన్యం, చిరు ధాన్యాలు వాడకం, విలువ, ఆధారిత ఉత్పత్తుల పై రైతులకు అవగాహన కల్పించారు. కృషి విజ్ఞాన కేంద్రం విస్తరణ విభాగ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. లోకేష్ బాబు జీవన ఎరువులను తప్పని సరిగా వాడుకోవాలని సూచించారు. ఆధునిక వ్యవ సాయ పరికరమైన డ్రోన్, నానో టెక్నాలజీతో వచ్చిన నానో యూరియా, నానో డిఏపిని వాడుకోవాలన్నారు. జిల్లా వనరుల కేంద్రం (నెల్లూరు) వ్యవసాయ అధికారి ఈ. శైలజ కుమారి వరిలో ఎరువుల యాజమాన్యం, కలుపు యాజమాన్యం పద్ధతుల గురించి తెలియజేశారు. కెవికె శాస్త్రవేత్త డాక్టర్ లోకేష్ బాబు ద్రవరూప జీవన ఎరువుల ప్రాముఖ్యత ఉప యోగాల గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి వి.వి శిరీషా రాణి వ్యవసాయ శాఖలో అమ లవుతున్న పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ

టిడిపిలో పలువురు చేరిక



పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎంఎల్ఎ కోటంరెడ్డి

ప్రజాశక్తి- నెల్లూరు సిటీ

రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న.. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు సకాలంలో అందాలన్నా.. సుపరిపాలన సాగాలన్న నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 20వ డివిజన్ వై.సి.పి. కీలక నేతలు ఆరుగుంట దామోదర్ రెడ్డి (పిచ్చిరెడ్డి), వాకాటి ప్రసాద్ రెడ్డి, చల్లగుంట్ల రాంబాబు, ఆలూరు సంపత్ రెడ్డి, పసల సుబ్బయ్య, గుడ్డిపాతల రవి, చెరుకూరు వినోద్‌లు, సజ్జాపురం గ్రామానికి చెందిన ఎరగల పెంచలయ్య, 22వ డివిజన్ సప్తగిరి కాలనీ కలపాటి జయంతి రెడ్డి, కట్టా సులోచన, సముద్రాల ప్రశాంతి, మిత్ర బృందాలు సోమవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పరిస్థితులు అంతా తెలుగుదేశం, జనసేన పార్టీలకు అనుకూ లంగా ఉన్నాయన్నారు. తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీల్లో పెద్దఎత్తున చేరికలు ఉండబోతున్నా యన్నారు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన ప్రభంజనం ఖాయం అనేదానికి సంకేతాలే ఈ చేరికలన్నారు. రాష్ట్రం అన్ని అన్ని రంగాలలో ముందుకు సాగాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు తప్పకుండా ఇంటికే చేరుతా యన్నారు.కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కంటే సాయి బాబా, 20వ డివిజన్ కార్పొరేటర్ చేజర్ల మహేష్, టిడిపి నాయకులు దారా మల్లి, ఖాదర్ బాషా, రవీంద్రారెడ్డి, దిలీప్ రెడ్డి, డేవిడ్ రాజా, నాటకరాణి నవీన్, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి రిజిస్ట్రేషన్ పత్రం అందజేస్తున్న దృశ్యం

మహిళల పేరుపైనే రిజిస్ట్రేషన్లు

ప్రజాశక్తి-కోవూరు

రాష్ట్రంలో 31 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఎటువంటి లింక్ డాక్యుమెంట్స్ అవసరం లేకుండానే రిజిస్ట్రేషన్ చేసి మహిళల పేరు మీదనే రిజిస్ట్రేషన్ చేసి వారికి పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరులోని తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం మండలానికి సంబంధించి 1660 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసి వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కచెల్లెమ్మలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సొంతింటి కల నెరవేర్చేలా చర్యలు తీసుకుంటుంటే చంద్రబాబు నాయుడు అడ్డుకుని కోర్టులో కేసులు వేశారన్నారు. ఈ కారణంగానే ఈ పట్టాలు పంపిణీ ఆలస్యం కావడం జరిగిందన్నారు. ఒక్కొక్క ఇంటికి రిజిస్ట్రేషన్ చేయించాలంటే 15 నుంచి 25 వేల వరకు ఖర్చు అవుతుందని, ఒక్క రూపాయి కూడా లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా ప్రభుత్వమే ఖర్చులు భరించి డాక్యుమెంట్స్ ఇచ్చిందన్నారు. ఓవైపు రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నా మేనిఫెస్టోలో చెప్పిన విధంగా హామీలను అమలు పరచడమే కాకుండా 33 పథకాలను ప్రవేశపెట్టి వలంటీర్‌ల వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటికే ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు.కార్యక్రమంలో డి.నిరంజన్‌బాబురెడ్డి, పి.రాధాకృష్ణారెడ్డి, నల్లపరెడ్డి జయత్ కుమార్ రెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు, తహశీల్దార్, ఇఒపిఆర్‌డి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి

అపోలోలో సిరామిక్ ఇంప్లాంట్స్

ప్రజాశక్తి-నెల్లూరు: అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సల్లో నూతన శకానికి నాంది పలికిందని ఆ వైద్యశాల సీనియర్ కన్సల్ టెంట్, జాయిం ట్ రీప్లేస్ మెంట్ అండ్ ఆర్థోస్కోపి సర్జన్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని అపోలో వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సల్లో 100 శాతం సురక్షితమైన సిరామిక్ ఇంప్లాంట్ పద్ధతి అన్నారు. ఇప్పటి వరకూ వివిధ రకాల్లో చేసే మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సల్లో మోకీలు వద్ద అమర్చే ఇంప్లాంట్స్ గోల్డ్, సిల్వర్ తో తయారు చేసేవి వాడేవారన్నారు. అయితే అవి కొద్ది సంవత్సరాల తర్వాత ఇన్ ఫెక్షన్ అయ్యే అవకాశాలుండటంతో ఈ తరహా ఆపరేషన్ పై దృష్టి సారించామని, అపోలో హాస్పిటల్స్ సంస్థ పూర్తి స్థాయి వంద శాతం సురక్షితమైన ఇంప్లాంట్స్ ను తీసుకొచ్చే దిశగా ప్రయత్నాలు చేసి విజయవంతమైంది. గోల్డ్, సిల్వర్ ఇంప్లాంట్స్ స్థానంలో సిరామిక్ ఇంప్లాంట్స్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. సిరామిక్ ఇంప్లాంట్స్ వంద శాతం సురక్షితమైంది. ఎన్ని సంవత్సరాలు గడచినా సిరామిక్ ఇంప్లాంట్స్ ఇన్ ఫెక్షన్లకు గురికాదని స్పష్టం చేశారు. అంతే కాకుండా సాధారణ ఇంప్లాంట్స్ కంటే సిరామిక్ ఇంప్లాంట్స్ జీవిత కాలం చాలా ఎక్కువ. శస్త్ర చికిత్స చేయించుకున్న వారి జీవిత కాలం పొడిగింపులో కూడా చాలా ఉపయోగకరం. సిరామిక్ ఇంప్లాంట్స్ ఎన్ని సంవత్సరాలు గడిచినా తడిగానే ఉంటూ రోగి జీవన ప్రమాణాన్ని మెరుగు పరుస్తుందన్నారు. ఈ సిరామిక్ ఇంప్లాంట్స్ నగరంలోని అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. వందశాతం సురక్షితమైన సిరామిక్ ఇంప్లాంట్స్ ను మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలు చేసుకుని రోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ ఆదిత్య, డాక్టర్ షాహుల్ తదితరులు పాల్గొన్నారు